# స్ఫూర్తి పత్రిక

Voice of Truth

APTEL/26/A0542

విలేకరులు కావలెను

స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు

కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు మండల రిపోర్టర్స్ కావలెను.

స్ఫూర్తి పత్రిక Voice of Truth

గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.

ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.

ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | 8సంపుటి : 01 సంచిక : 228 | పేజీలు : 04 వెల రూ. 2/- | శుక్రవారం 09-10-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 228 | PAGES : 04 PRICE : 2 | FRIDAY 09 OCTOBER 2026

## మొబైల్ ఫోన్ ఇప్పుడు సుపరిపాలనకు సాధనం: ప్రధాని మోదీ

- దేశంలోని ప్రతీ జిల్లాకు 5జీ సేవలు విస్తరించాయన్న మోదీ
- మొబైల్ ఇంటర్నెట్ వేగం 2022తో పోలిస్తే 10 రెట్లు పెరిగిందని వెల్లడి
- డిజిటల్ ఇండియా ద్వారా సాంకేతిక అంతరాలను తగ్గించామన్న ప్రధాని



భారత టెలికాం రంగం కేవలం నెట్‌వర్క్‌లు, స్పెక్ట్రమ్, ఇంటర్నెట్ వేగానికే పరిమితం కాలేదని, సుపరిపాలన, ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడంలో మిగతా 2లో

## యుద్ధం తర్వాత చమురు ధరలు భారీగా తగ్గుతాయి

- ఇరాన్‌తో యుద్ధం.. చమురు ధరలపై ట్రంప్ సంచలన ప్రకటన
- ఇరాన్‌తో యుద్ధం త్వరలో ముగుస్తుందని ట్రంప్ ప్రకటన
- ఇరాన్‌కు అణ్వాయుధం దక్కనివ్వబోమని స్పష్టీకరణ



ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం త్వరలోనే ముగుస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. యుద్ధం ముగిసిన వెంటనే అంతర్జాతీయ మార్కెట్‌లో మిగతా 2లో

## నాపై పోటీ చేసి గెలువు: కేటీఆర్‌కు దానం నాగేందర్ సవాల్



- ఖైరతాబాద్ బరిలో దిగాలని కేటీఆర్‌కు దానం నాగేందర్ సవాల్
- ఉప ఎన్నిక తమ ప్రభుత్వ పాలనకు రెఫరెండం అని వ్యాఖ్య
- ఇండియా కూటమి 'సేవ్ డెమోక్రసీ' ర్యాలీలో కీలక వ్యాఖ్యలు

ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ బహిరంగ సవాల్ విసిరారు. ఖైరతాబాద్‌లో తనపై పోటీ చేసి గెలవాలని, ఈ పోరులో తాడోపేడో తేల్చుకుందామని ఆయన వ్యాఖ్యానించారు హైదరాబాద్‌లో ఇండియా కూటమి చేపట్టిన మిగతా 2లో

- ★ నానా పటేకర్ మృతి పట్ల సీఎం దిగ్భ్రాంతి
- ★ ఓటు హక్కును హరించే కుట్ర
- ★ రాహుల్, ప్రియాంకలపై పోలీసుల దాడి మోదీ, అమిత్ షాల అసహనానికి నిదర్శనం
- ★ ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి
- ★ పోలీస్‌స్టేషన్ వద్ద రాహుల్, ప్రియాంకలను కలిసేందుకు యత్నం
- ★ అడ్డుకున్న పోలీసులు
- ★ బాలీవుడ్ నటుడు, డైరెక్టర్ నానా పటేకర్ ఆకస్మిక మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.
- ★ హిందీ, మరాఠీ సినిమాల్లో తన విలక్షణమైన నటన, శక్తివంతమైన సంభాషణా శైలి, సహజమైన అభినయంతో నానా పటేకర్ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు.
- ★ ఎన్నికల సంఘం , కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీరుపై సీఎ రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.
- ★ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లను లక్ష్యంగా చేసుకుని కుట్ర పన్నారని, ప్రజల ఓటు హక్కును ఈసీ హరిస్తోందని ఆయన ఆరోపించారు.
- ★ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అయిన ఓటు హక్కును కొల్లగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని మరిపడ్డారు.

### ప్రధాని మోదీ కనుసన్నల్లో ఈసీ అధికారులు

# పని చేస్తున్నారు

**ఒక విలక్షణమైన ప్రతిభను సినీ ప్రపంచం కోల్పోయింది..**



బాలీవుడ్ నటుడు, డైరెక్టర్ నానా పటేకర్ ఆకస్మిక మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హిందీ, మరాఠీ సినిమాల్లో తన విలక్షణమైన నటన, శక్తివంతమైన సంభాషణా శైలి, సహజమైన అభినయంతో నానా పటేకర్ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. నటుడిగా మాత్రమే కాకుండా దర్శకుడిగా, రంగస్థల కళాకారుడిగా కూడా ఆయన సినీ రంగానికి విశిష్టమైన సేవలందించారని గుర్తుచేసుకున్నారు. నానా పటేకర్ మరణంతో మిగతా 2లో

### తీర్థం ఇస్తే తాగరు.. తాగినట్లు నటిస్తారు..

## ఇదే వారు పాటించే సెక్యులరిజం



- త్వరలో కొత్త పార్టీ ప్రారంభిస్తా: విజయసాయిరెడ్డి
- కొందరికి తీర్థం ఇస్తే.. వేళ్ల సందుల నుంచి వదిలేస్తారన్న విజయసాయి
- వైసీపీ హయాంలో తిరుమల లడ్డూలో అక్రమాలు నిజమేనని వెల్లడి
- ఏపీలో తమ పార్టీ మూడో ప్రధాన శక్తిగా ఎదుగుతుందని ధీమా

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇవాళ తిరుపతిలో మీడియా సమావేశం నిర్వహించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కొందరు ఆలయాలకు వెళ్లినప్పుడు అర్చకులు తీర్థం ఇస్తే, తాగినట్లు నటిస్తూ వేళ్ల సందుల్లోంచి కిందకు వదిలేస్తారని, ఇదే వారు పాటించే సెక్యులరిజం అని ఆయన విమర్శించారు. తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆయన, తాను స్వచ్ఛమైన హిందువునని, ఇతర మతాల ప్రార్థనా స్థలాలకు కూడా వెళతానని అన్నారు. ఈ సందర్భంగా ఏపీలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు విజయసాయిరెడ్డి ప్రకటించారు. కులాలు, మతాలకు అతీతంగా ప్రజలందరినీ ఏకం చేసేలా తమ పార్టీ మిగతా 2లో

### వైసీపీ అభ్యర్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా

## అధికారులపై ఒత్తిడి చేస్తున్నారు

**స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అడ్డుకునే కుట్ర: అంబటి**

- సీఎం, మంత్రి లోకేశ్ ఆదేశాలతోనే ఇదంతా జరుగుతోందని ఆరోపణ
- నామినేషన్లు తిరస్కరిస్తే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరిక
- స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను నామినేషన్ దశలోనే అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు ఆరోపించారు.



స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను నామినేషన్ దశలోనే అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు ఆరోపించారు. రిజర్వేషన్ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులకు అవసరమైన మిగతా 2లో

## రైతులపై కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి



బీఆర్ఎస్ పోరుబాట.. ఈ నెల 14న సింగరేణి కార్మిక గర్జన సభ..

రైతులకు బేడీలా?: కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు ఆగ్రహం

జూరాల నీటి కోసం ఆందోళన చేసిన రైతులపై కేసులు నమోదు

హైదరాబాద్: కాంగ్రెస్ పాలనలో సింగరేణి ప్రతిష్ఠ దిగజారుతోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు ధ్వజమెత్తారు. మిగతా 2లో

### వ్యక్తులు కాదు, వ్యవస్థే ముఖ్యం:

## ఐటీడీపీకి నారా లోకేశ్ దిశానిర్దేశం

**బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం**

- ఐటీడీపీ విభాగంపై నారా లోకేశ్ సమీక్షా సమావేశం
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన
- వైసీపీ దుష్ప్రచారాన్ని దీటుగా తిప్పికొట్టాలని పిలుపు
- ఐటీడీపీ కమిటీలను త్వరగా నియమించాలని ఆదేశం



వ్యక్తులు కాదు, వ్యవస్థే ప్రధానమనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ ఐటీ వింగ్ (ఐటీడీపీ) పనిచేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, మిగతా 2లో

### నానా పటేకర్ మరణవార్త

## తెలిసి చింతిస్తున్నా



- పవన్ కల్యాణ్ పోలవరం పర్యటన మరోసారి వాయిదా
- గుండెపోటుతో మరణించిన ప్రముఖ బాలీవుడ్ నటుడు, దర్శకుడు నానా పటేకర్ మృతిపట్ల జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంతాపం ప్రకటించారు.
- 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ... ప్రముఖ నటులు నానా పటేకర్ ఆకస్మిక మరణ వార్త తెలిసి చింతిస్తున్నట్లు తెలిపారు.

గుండెపోటుతో మరణించిన ప్రముఖ బాలీవుడ్ నటుడు, దర్శకుడు నానా పటేకర్ మృతిపట్ల జనసేన అధినేత, మిగతా 2లో

- ➤ అమరావతి ఓఆర్ఆర్, పోలవరం బ్రిడ్జి.. కేంద్రానికి చంద్రబాబు కీలక విజ్ఞప్తులు
- ➤ ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ
- ➤ ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ
- ➤ అమరావతి ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి పూర్తి సహకారం అందించాలని వినతి
- ➤ పోలవరం ప్రాజెక్టు వద్ద ఐకానిక్ వంతెన నిర్మించాలని ప్రతిపాదన
- ➤ రాష్ట్ర తీరప్రాంత అభివృద్ధికి బీచ్ రోడ్ ప్రాజెక్టుపై దృష్టి సారించాలని విజ్ఞప్తి
- ➤ ఏపీలోని కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్రానికి వినతి పత్రం
- ➤ దక్షిణాది జోనల్ కౌన్సిల్ సమావేశం అంశాలపై ప్రస్తావన
- ➤ గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై ప్రత్యేకంగా విజ్ఞప్తి
- ➤ ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ.. పోలవరం, జలధారపై కీలక చర్చ
- ➤ ఢిల్లీ పర్యటనలో బిజీగా గడుపుతున్న చంద్రబాబు
- ➤ కీలక ప్రాజెక్టుల పురోగతిని సీఆర్ పాటిల్‌కు వివరించిన చంద్రబాబు
- ➤ అమరజీవి జలధారకు నిధులు ఇవ్వాలని విన్నపం

### అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ..

## పెండింగ్ అంశాలపై వినతి

**CII పై మొదటి హక్కులు నాకే ఉంటాయి: చంద్రబాబు**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలకమైన పెండింగ్ అంశాలపై ఈ భేటీలో చర్చించారు. మిగతా 2లో

### కూటమి ప్రభుత్వం యువత

## భవిష్యత్తుతో ఆడుకుంటోంది



- ▶▶ గంజాయి నిర్మూలన హామీ ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీసిన శ్యామల
- ▶▶ టీవీ షోలపై కాకుండా గంజాయిపై దృష్టి పెట్టాలని హోంమంత్రికి హితవు
- ▶▶ రాష్ట్రంలో మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరుకుతున్నాయని ఆరోపణ

కూటమి ప్రభుత్వం యువత భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని, రాష్ట్రంలో మాదకద్రవ్యాలను నియంత్రించడంలో మిగతా 2లో

## మొబైల్ ఫోన్ ఇప్పుడు సుపరిపాలనకు సాధనం: ప్రధాని మోదీ

మొబైల్ కనెక్టివిటీ ఒక కీలక శక్తిగా ఆవిర్భవించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. నేడు ఢిల్లీలో ప్రారంభమైన 10వ 'ఇండియా మొబైల్ కాంగ్రెస్' (ఐఎంసీ) 2026 సదస్సును ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. దశాబ్ద కాలంలో మొబైల్ ఫోన్లు సాధారణ కమ్యూనికేషన్ పరికరాల స్థాయి నుంచి సుపరిపాలనను అందించే ముఖ్యమైన సాధనాలుగా రూపాంతరం చెందాయని అన్నారు. 'మొబైల్ ఫోన్ ఇప్పుడు సుపరిపాలనకు ఒక సాధనంగా మారింది' అని ఆయన పేర్కొన్నారు. భారత టెలికాం ప్రస్థానంలో ఇండియా మొబైల్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని ప్రధాని గుర్తుచేశారు. ఇదే వేదికపై దేశంలో 5జీ సేవలను ప్రారంభించాం. 2023 నాటికి 5జీని దేశవ్యాప్తంగా విస్తరింపజేయడంలో ముందడుగు వేశాం. ఈ రోజు దేశంలోని ప్రతి జిల్లాకు 5జీ కనెక్టివిటీ చేరింది. ప్రస్తుతం దేశంలో 5.5 లక్షలకు పైగా 5జీ బేస్ స్టేషన్లు పనిచేస్తున్నాయి. 2022తో పోలిస్తే మొబైల్ ఇంటర్నెట్ వేగం 10 రెట్లు పెరిగింది" అని ప్రధాని వివరించారు.ఒక దశాబ్దం క్రితం దేశంలో 'డిజిటల్ విభజన' ఒక పెద్ద సవాలుగా ఉండేదని, కొత్త సాంకేతికత కొందరికే దక్కేదని మోదీ గుర్తుచేశారు. ఈ సమస్యను అధిగమించేందుకే 'డిజిటల్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రారంభించామని, మొబైల్ ఫోన్‌ను కేంద్రంగా చేసుకుని డిజిటల్ సేవలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తెచ్చామని వివరించారు. భారతీయులకు టెలికాం అంటే కేవలం సాంకేతికత మాత్రమే కాదని, అంతకు మించి అని ఆయన అన్నారు.కోవిడ్ మహమ్మారి సమయంలో భారత డిజిటల్ వ్యవస్థ ప్రాముఖ్యతను ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో కార్యకలాపాలు స్తంభించిపోయినప్పుడు కూడా, మన దేశంలో కార్యాలయాలు, బ్యాంకులు, విద్యా సంస్థలు డిజిటల్ మౌలిక సదుపాయాల వల్లే నిరంతరాయంగా పనిచేయగలిగాయని గుర్తుచేశారు. ఈ ఏడాది ఐఎంసీ థీమ్ 'సరిహద్దులు లేని విస్తరణ' అని, ఇది భారత టెలికాం, డిజిటల్ మౌలిక సదుపాయాల ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుందని మోదీ అన్నారు. అక్టోబర్ 7 నుంచి 10 వరకు జరగనున్న ఈ సదస్సును టెలికమ్యూనికేషన్స్ విభాగం, సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఓఏఐ) సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైన దేశ, విదేశీ టెలికాం ఆపరేటర్లు, పరిశ్రమల అధిపతులు, నిపుణులు, స్టార్టప్ ప్రతినిధులకు ప్రధాని స్వాగతం పలికారు.

## యుద్ధం తర్వాత చమురు ధరలు భారీగా తగ్గుతాయి

చమురు ధరలు భారీగా పడిపోతాయని అంచనా వేశారు. ఇరాన్ అణ్వాయుధం పొందకుండా అడ్డుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.టెక్సాస్‌లోని శాన్ ఆంటోనియోలో జరిగిన రిపబ్లికన్ పార్టీ ప్రచార సభలో ట్రంప్ మాట్లాడారు. ఇరాన్ అణు ముప్పును ఎదుర్కొనేందుకు తమ ప్రభుత్వం తీసుకున్న సైనిక చర్యలను ఆయన సమర్థించుకున్నారు.అమెరికా సైనిక చర్యలు త్వరలో ముగిసే అవకాశం ఉందని ట్రంప్ సంకేతాలిచ్చారు. "మేం త్వరలోనే అక్కడి నుంచి బయటకు వస్తాం. ఆ తర్వాత చమురు ధరలు కిందకు పడిపోతాయి" అని అన్నారు. యుద్ధం కారణంగా చమురు ధరలు పెరిగాయని అంగీకరించినా.. ఊహించినంతగా పెరగలేదని చెప్పారు.గత ప్రభుత్వాలు ఇరాన్ అణు కార్యక్రమాన్ని అడ్డుకోవడంలో విఫలమయ్యాయని ట్రంప్ విమర్శించారు. చాలా ఏళ్ల క్రితమే ఈ సమస్యను పరిష్కరించాల్సిందని పేర్కొన్నారు.ఇరాన్ ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వాయుధాన్ని పొందనివ్వబోమని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్‌తో ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. తన ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్ ఈ వ్యవహారంలో చర్చలు జరుపుతున్నారని తెలిపారు. అయితే యుద్ధం ముగియాలనే తొందరలో ఏదో ఒక ఒప్పందాన్ని అంగీకరించేందుకు తాను సిద్ధంగా లేనని ట్రంప్ స్పష్టం చేశారు.ఇరాన్ సంక్షోభం వల్ల ఇంధన ధరలు పెరగడంతో ద్రవ్యోల్బణం అధికంగా కనిపిస్తోందని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ అన్నారు. యుద్ధం ముగిశాక ఇంధన సరఫరాలు మెరుగుపడతాయని, ద్రవ్యోల్బణం తగ్గడంతో పాటు రుణ వడ్డీ రేట్లు కూడా దిగివచ్చే అవకాశం ఉందని

## నాపై పోటీ చేసి గెలువు: కేటీఆర్‌కు దానం నాగేందర్ సవాల్

'సేవ్ డెమోక్రసీ' ర్యాలీలో దానం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉప ఎన్నికకు తాను పూర్తిగా సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. 'దానం నాగేందర్ అంటేనే ఒక బ్రాండ్' అని ధీమా వ్యక్తం చేసిన ఆయన, ఈ ఉప ఎన్నిక తమ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ఒక రెఫరెండంగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ విధానానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలపైనా దానం స్పందించారు. ప్రజల ఓటు హక్కును కాలరాసే అధికారం ఎవరికీ లేదని, ఆ అధికారం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు. ఈ నిరసనలకు రాహుల్ గాంధీతో పాటు ఇండీ కూటమి నేతలు, యువత మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి సికింద్రాబాద్ నుంచి లోక్‌సభకు పోటీ చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఆయనపై అనర్హత వేటు పడటంతో ఈ స్థానం ఖాళీ అయింది. ఈ నేపథ్యంలోనే జరగనున్న ఉప ఎన్నికలో విజయం సాధించి తీరుతామని దానం ధీమా వ్యక్తం చేశారు.

## తీర్థం ఇస్తే తాగరు.. తాగినట్టు నటిస్తారు.. ఇదే వారు పాటించే సెక్యులరిజం

ఉంటుందని తెలిపారు. అధికార టీడీపీ కూటమి, ప్రధాన ప్రతిపక్షమైన వైసీపీ తర్వాత తమ పార్టీ మూడో ప్రధాన శక్తిగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై నిలబడుతూ, ప్రభుత్వం, ప్రతిపక్షంపై నిర్మాణాత్మక విమర్శలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.తిరుమల లడ్డూ ప్రసాదం వివాదంపై కూడా సాయిరెడ్డి స్పందించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో లడ్డూ తయారీలో అక్రమాలు జరిగాయని అంగీకరించారు. అయితే, ప్రసాదంలో జంతు కొవ్వు ఉందన్న ఆరోపణలను ఆయన గట్టిగా ఖండించారు. తాము కిలో నెయ్యిని రూ. 320-400 మధ్య కొంటే, ప్రస్తుత ప్రభుత్వం రూ. 658కి కొంటోందని, బహిరంగ మార్కెట్‌లో స్వచ్ఛమైన నెయ్యి ధర రూ. 1,000 పైనే ఉందని పేర్కొంటూ నెయ్యి నాణ్యతను ప్రశ్నించారు.కడప జిల్లాలోని కొన్ని ఆలయాల్లోకి ఇప్పటికీ దళితులను అనుమతించడం లేదని ఆరోపించిన ఆయన... తమ పార్టీ అధికారంలోకి వస్తే అలాంటి వివక్ష చూపేవారికి కఠిన శిక్షలు, జైలు శిక్ష తప్పవని హెచ్చరించారు. ఏపీ రాజకీయ క్షేత్రంలో ఆసక్తికర మలుపులు చోటుచేసుకుంటున్నాయి. వైసీపీ మాజీ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి త్వరలోనే రాజకీయ పార్టీని ప్రారంభించబోతున్నట్లు ప్రకటించారు. అలాగే పలు అంశాలపై ఆయన ప్రసంగించారు.తిరుమల లడ్డూ తయారీలో అక్రమాలు జరిగిన విషయం వాస్తవమేనని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. లడ్డూ తయారీలో కల్తీ జరిగిన మాట నిజమేనని.. కానీ అందులో ఎలాంటి జంతు సంబంధమైన కొవ్వు పదార్థాలూ లేవని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కిలో నెయ్యి రూ.320 నుంచి 400 రూపాయలకే కొనుగోలు చేసిందని.. ప్రస్తుత ప్రభుత్వం కిలో రూ.658లకు కొనుగోలు చేస్తోందన్నారు. స్వచ్ఛమైన నెయ్యి ధర కిలోకి వెయ్యి రూపాయలకు పైగానే పలుకుతుండగా.. మరి వీరు వాడుతున్నది స్వచ్ఛమైన నెయ్యి ఎలా అవుతుందని ఆయన నిలదీశారు.కడపలో దళితులను ఆలయం లోపలికి కూడా రానివ్వడం లేదని విజయసాయి రెడ్డి ఆరోపించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే దళితులపై వివక్ష చూపేవారిని కఠినంగా శిక్షిస్తామని.. వారిని జైలుకు పంపుతామన్నారు. కొత్తపార్టీ ద్వారా అన్ని మతాలు, కులాలను కలుపుకొనిపోతామని.. రాష్ట్రంలో ప్రధాన పార్టీలకు ప్రత్యామ్నాయ పార్టీగా నిలుస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు కులమతాలను రాజకీయాలకు వాడుకోవద్దని ఆయన హితవు పలికారు.

## నానా పటేకర్ మరణవార్త తెలిసి చింతిస్తున్నా

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంతాపం ప్రకటించారు. 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ... ప్రముఖ నటులు నానా పటేకర్ ఆకస్మిక మరణ వార్త తెలిసి చింతిస్తున్నట్లు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఎటువంటి పాత్రలోనైనా ఒదిగిపోయే నటుడు నానా పటేకర్ అని కొనియాడారు. 'క్రాంతివీర్' చిత్రంలో ఆయన నటన మరచిపోలేనిదన్నారు.పరిందా, ఖామోషీ, తిరంగా, అగ్నిసాక్షి, నటసామ్రాట్, అబ్ తక్ చప్పన్, అపహరణ్ లాంటి చిత్రాలు నానా పటేకర్ నట జీవితంలో కొన్ని మచ్చు తునకలుగా చెప్పుకొచ్చారు. భారత సైన్యంలోనూ గౌరవపూర్వక సేవలందించారని తెలిపారు. నానా పటేకర్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.కాగా.. ప్రముఖ నటుడు నానా పటేకర్ గుండెపోటుతో కన్నుమూశారు. గోవాలోని దోనా పౌలా ప్రాంతంలోని స్పృహతప్పి పడిపోయిన నానా పటేకర్‌ను కుటుంబసభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించగా.. సుమారు 45 నిమిషాల పాటు వైద్యులు ఆయనకు సీపీఆర్ చేశారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో తెల్లవారుజామున 5:20 గంటలకు గుండెపోటుతో నానా పటేకర్ మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. నానా పటేకర్ మృతిపట్ల సినీ ప్రముఖులు సంతాపం ప్రకటిస్తున్నారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేపట్టాల్సిన పోలవరం ప్రాజెక్టు పర్యటన మరోసారి వాయిదా పడింది. అక్టోబర్ 9న పోలవరం వెళ్లాలని నిర్ణయించినప్పటికీ.. తాజాగా పర్యటన తేదీలో మార్పు చేశారు. ఈ నెల 12న పవన్ కల్యాణ్ పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్నారు. పర్యటనకు సంబంధించిన మార్పును అధికార వర్గాలు వెల్లడించాయి.

## కూటమి ప్రభుత్వం యువత భవిష్యత్తుతో ఆడుకుంటోంది

పూర్తిగా విఫలమైందని వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ఎన్నికల సమయంలో గంజాయిని సమూలంగా నిర్మూలిస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేశ్ ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని శ్యామల అన్నారు. "హోంమంత్రి వంగలపూడి అనితకు టీవీ షోల టీఆర్పీలపై ఉన్న శ్రద్ధ గంజాయి కేసులను అరికట్టడంపై లేదు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గంజాయి లేకుండా చేస్తానన్న ఆమె సవాల్ ఏమైంది?" అని ఎద్దేవా చేశారు. కూటమి నేతలు ఆడుతున్నది యువత భవిష్యత్తును నాశనం చేసే 'టాక్సిక్ గేమ్' అని ఆమె ఆరోపించారు.రాష్ట్రంలో గంజాయి, లిక్విడ్ గంజాయి, ఎండీఎంఏ వంటి మాదకద్రవ్యాల విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని శ్యామల అన్నారు. ఇటీవల అనకాపల్లిలో రూ.3 కోట్ల విలువైన గంజాయి, అల్లూరి జిల్లాలో రూ.1.34 కోట్ల విలువైన లిక్విడ్ గంజాయి పట్టుబడటమే ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లాలో పోలీసుల కారులోనే గంజాయి దొరకడం సిగ్గుచేటని విమర్శించారు.ఈగల్' వెబ్‌సైట్ లెక్కల ప్రకారం రాష్ట్రంలో వేల కేసులు నమోదు చేసి, 6 లక్షల కిలోలకు పైగా గంజాయిని పట్టుకున్నారని... అలాంటప్పుడు గంజాయే లేదని ఎలా ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వాన్ని ఆమె నిలదీశారు. ఆపరేషన్ చైతన్య, గరుడ వంటి కార్యక్రమాలు విఫలమయ్యాయని, ప్రభుత్వం మాటలు చెప్పడం మాని చేతల్లో చూపించాలని హితవు పలికారు.కూటమి ప్రభుత్వం.. యువత భవిష్యత్తుతో ఆడుకుంటోందని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి ఆరె శ్యామల ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రధాని మోదీ కనుసన్నల్లో ఈసీ అధికారులు పని చేస్తున్నారు

భారతీయ సినీ ప్రపంచం ఒక విలక్షణమైన ప్రతిభను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు, ప్రగాఢ సానుభూతిని, తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. ఇదిలా ఉంటే నానా పటేకర్ ఈరోజు ఉదయం 5గంటలకు గుండెపోటుతో మరణించారు. నానా పాటేకర్ గోవాలోని తన నివాసంలో ఉండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో ఆయనను ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ 45 నిమిషాల పాటు సీపీఆర్ చేసినప్పటికీ ఫలితంలేదని వైద్యులు వెల్లడించారు. ఆయన మరణంతో బాలీవుడ్‌లో ఒక్కసారిగా విషాదం నిండుకుంది.

ఎన్నికల సంఘం , కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీరుపై సీఎ రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లను లక్ష్యంగా చేసుకుని కుట్ర పన్నారని, ప్రజల ఓటు హక్కును ఈసీ హరిస్తోందని ఆయన ఆరోపించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన రాహుల్ గాంధీ ఉన్న పీఎస్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అయిన ఓటు హక్కును కొల్లగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని మరిపడ్డారు.దేశం చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. నిబంధనల పేరుతో అన్యాయంగా తొలగించిన ఓట్లన్నింటినీ మళ్లీ ఓటరు జాబితాల్లో చేర్చాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే వరకు ప్రభుత్వపరంగా, పార్టీపరంగా పోరాటం కొనసాగుతుందని తేల్చిచెప్పారు. అదేవిధంగా కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఆయనను వెంటనే రాజీనామా చేయించాలని, లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వం తీవ్ర మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, వాళ్లే గద్దె దిగిపోవాల్సి వస్తుందని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని దేశ ప్రజలు ఎప్పటికీ క్షమించరని సీఎం రేవంత్ రెడ్డి కామెంట్ చేశారు.దేశంలో పౌరుల ఓటు హక్కును హరించేందుకు కేంద్ర ప్రభుత్వం భారీ కుట్ర పన్నుతోందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీ కనుసన్నల్లోనే ఎన్నికల సంఘం అధికారులు పనిచేస్తున్నా రని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో తప్పు లు చేసిన వారిని వదిలేసి, ఆ తప్పు లను సరిదిద్దాలని డిమాండ్ చేసిన రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ, మల్లి కార్జున ఖర్గేలతో పాటు ఇండియా కూటమి నేతలను అరెస్టు చేయడం ప్రజా స్వామ్యాన్ని అపహా స్యం చేయడమేనని ఆగ్ర హం వ్యక్తం చేశారు. రాహుల్, ప్రియాంకలపై పోలీసుల దాడి మోదీ, అమిత్ షాల అసహ నానికి నిదర్శన మని విమర్శించారు. దేశంలో ప్రతిపక్ష నేతలపై ఇలాంటి దాడులు జరగ డం ప్రజాస్వామ్యానికి చీకటి రోజని అభి వర్ణి ంచారు. బుధవారం ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్‌చేస్తూ.. జంతర్‌మంతర్ వద్దకు బయలుదేరిన రాహుల్, ప్రియాంక తదితరు లను పోలీసులు అరెస్టు చేసి బారఖంబా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఢిల్లీకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి.. కేరళ సీఎం వీడీ సతీషన్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలతో కలిసి వారిని కలిసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లా డారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీ, ఖర్గేల అరెస్టు దారుణమని మండిపడ్డారు.

ప్రజలను రెండు వర్గాలుగా విభజించే యత్నం

దేశ ప్రజలను రెండు వర్గాలుగా విభజించేందుకు కేంద్రం ప్రమాదకర క్రీడకు తెరలేపిందని సీఎం విమర్శించారు. ఓటు హక్కు ఉన్నవారు, ఓటు హక్కు లేని పౌరులుగా దేశాన్ని విడగొడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఆదేశాల మేరకే సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ వ్యవహరి స్తున్నారని, ఆయన తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

'సైమన్ గో బ్యాక్' తరహాలోనే

నాడు స్వాతంత్ర్య పోరాటంలో 'సైమన్ గో బ్యాక్' ఉద్యమం ఏవిధంగా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిందో, నేడు జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ చేస్తున్న ఈ ఆందోళన కూడా భవిష్యత్తులో నరేంద్ర మోదీని అధికారంలో నుంచి దించడానికి దారితీస్తుందని హెచ్చరించారు. ఎన్నికల కమిషన్‌ను వాడుకుని ఓట్లను తొలగించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఈ అప్రజాస్వామిక విధా నాలపై దీర్ఘకాలిక కార్యాచరణతో పోరాడతా మని, ప్రజలందరినీ ఏకం చేసి ఈ కుట్ర లను మూకుమ్మడిగా తిప్పికొడతామన్నారు.

# అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ.. పెండింగ్ అంశాలపై వినతి

రెండు రోజుల పర్యటన నిమిత్తం ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు, రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన విషయాలపై కేంద్రం దృష్టి సారించాలని కోరుతున్నారు.ఈ సమావేశంలో ప్రధానంగా గోదావరి-కావేరి నదుల అనుసంధానం ప్రాజెక్టుపై చర్చ జరిగినట్లు తెలిసింది. ఇటీవల జరిగిన దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చిన విషయాన్ని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ బృహత్తర ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అమిత్ షాను ఆయన విజ్ఞప్తి చేశారు.జోనల్ కౌన్సిల్ సమావేశంలో చర్చించిన ఇతర అంశాల పురోగతిపై కూడా ఈ సందర్భంగా సమీక్ష జరిపినట్లు సమాచారం. రాష్ట్ర విభజన హామీలతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పెండింగ్ అంశాలను పరిష్కరించడంలో కేంద్రం సహకరించాలని చంద్రబాబు కోరినట్లు తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కాసేపటి క్రితం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని కీలక జల ప్రాజెక్టుల పురోగతిని, నిధుల అవసరాన్ని ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. ముఖ్యంగా పోలవరం, జల్ జీవన్ మిషన్‌కు సంబంధించిన అంశాలపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించారు.రాష్ట్రంలో రూ.30,000 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన 'జల్ జీవన్ మిషన్ - అమరజీవి జలధార' పథకం వివరాలను చంద్రబాబు కేంద్ర మంత్రికి తెలిపారు. రాష్ట్రంలోని 95 లక్షల గ్రామీణ కుటుంబాలకు గాను ఇప్పటికే 62 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయని, ఈ కొత్త పథకం ద్వారా మరో 27 లక్షల కుటుంబాలకు నీటి కనెక్షన్లు అందించడమే లక్ష్యమని వివరించారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు నిధులను సకాలంలో విడుదల చేయాలని కోరారు.అనంతరం పోలవరం ప్రాజెక్టు పురోగతిపై కూడా ఇరువురు నేతలు సమీక్షించారు. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేయాలనే లక్ష్యంతో పనులు వేగంగా సాగుతున్నాయని చంద్రబాబు తెలిపారు. ప్రాజెక్టుకు నిధుల కొరత లేకుండా కేంద్రం పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు, దక్షిణాది రాష్ట్రాల్లోని ఐదు నదుల అనుసంధానం అంశంపై కూడా చర్చించినట్లు సమాచారం. రెండు రోజుల పర్యటన నిమిత్తం చంద్రబాబు ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అవసరమైన సహాయ సహకారాలు, నిధులు, అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ ఆయన విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ప్రధానంగా, రాజధాని అమరావతి అభివృద్ధికి గుండెకాయ వంటి ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.దాదాపు 189 కిలోమీటర్ల పొడవుతో ప్రతిపాదించిన ఈ ఓఆర్ఆర్, రాజధాని ప్రాంత అభివృద్ధిలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుందని ముఖ్యమంత్రి వివరించారు. అమరావతి, విజయవాడ పరిసర ప్రాంతాల్లో భవిష్యత్తులో పెరిగే రవాణా అవసరాలను తీర్చడంలో ఈ ప్రాజెక్టు అత్యంత కీలకమని ఆయన కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.అదేవిధంగా, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహదపడే మరికొన్ని కీలక ప్రాజెక్టులను కూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాష్ట్ర జీవనాధారమైన పోలవరం ప్రాజెక్టు వద్ద ఎడమ, కుడి గట్లను అనుసంధానిస్తూ ఒక 'ఐకానిక్' వంతెన నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ప్రాజెక్టుకు అనుబంధంగా అవసరమైన రహదారులు, ఇతర వంతెనల నిర్మాణానికి సైతం కేంద్రం తోడ్పాటునందించాలని విన్నవించారు. రాష్ట్ర తీరప్రాంత అభివృద్ధికి, పర్యాటక, పారిశ్రామిక కనెక్టివిటీని పెంచేందుకు బీచ్ రోడ్ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించాలని చంద్రబాబు కోరారు. ఈ రహదారి నిర్మాణం ద్వారా తీరప్రాంత నగరాలు, ఓడరేవులు, పర్యాటక కేంద్రాల మధ్య అనుసంధానం మరింత మెరుగుపడుతుందని ఆయన వివరించారు.1995-96లో తాను సీఐఐని ప్రోత్సహించానని, ఇప్పుడు అందరూ హోస్ట్ చేస్తున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో జరిగిన సీఐఐ సదస్సులో ఆయన పాల్గొన్నారు. 1895లో కోల్‌కతాలో CII ఏర్పాటైందని, సీఐఐ మొదటి హక్కులు తనకు ఉంటాయని చంద్రబాబు తెలిపారు. 1990లో ఐటీని అందిపుచ్చుకున్నామని, తద్వారా హైదరాబాద్ అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు ఐటీ రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులను అందిపుచ్చుకోవడం వల్ల తెలుగు రాష్ట్రాలకు భారీ ప్రయోజనం కలిగిందన్నారు. ప్రస్తుతం అదే తరహాలో డిజిటల్ టెక్నాలజీ, డేటా సెంటర్లు, ఆధునిక కమ్యూనికేషన్ వ్యవస్థల విషయంలో ఆంధ్రప్రదేశ్‌ను ముందంజలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు .పెట్టుబడిదారులకు అనుమతులు, ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా వ్యవస్థలను మరింత సరళీకృతం చేస్తున్నామని చంద్రబాబు చెప్పారు. గతంలో పెట్టుబడుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ విధానాన్ని మార్చుతున్నామని తెలిపారు. దాదాపు అన్ని ప్రక్రియలను ఆన్‌లైన్‌లోకి తీసుకువచ్చి వేగంగా అనుమతులు ఇచ్చే విధంగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'తో పాటు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం, ఆధునిక డిజిటల్ మౌలిక సదుపాయాలు, డేటా సెంటర్లు, టెక్నాలజీ హబ్‌ల ఏర్పాటు ద్వారా ఏపీని దేశంలోనే ప్రముఖ పెట్టుబడి గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని చంద్రబాబు స్పష్టం చేశారు.డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధిలో భారత్ మరింత ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

# వైసీపీ అభ్యర్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా అధికారులపై ఒత్తిడి చేస్తున్నారు

ధ్రువీకరణ పత్రాలను సకాలంలో అందించకపోతే నామినేషన్లు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతోనే అధికారులు సర్టిఫికెట్లు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని అంబటి ఆరోపించారు.మాజీ మంత్రి అంబటి రాంబాబు తాజాగా మాట్లాడుతూ.. తహసీల్దార్లకు ఫోన్ చేసి ధ్రువపత్రాలు ఇవ్వొద్దని చెప్పే స్థాయికి చంద్రబాబు, లోకేశ్ దిగజారారని విమర్శించారు. ఈ వ్యవహారంపై కలెక్టర్‌ను కలిసి వెంటనే సర్టిఫికెట్లు జారీ చేయాలని విజ్ఞప్తి చేశామని, చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారని చెప్పారు. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత గణనీయంగా పెరిగింది. అలాగే, వైఎ?స్సార్‌సీపీ ప్రజాదరణ పెరుగుతోంది. నిజాయితీగా ఎన్నికలు జరిగితే చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా ఓడిపోవడం ఖాయమని అన్నారు. సర్టిఫికెట్లు ఇవ్వకుండా నామినేషన్లు తిరస్కరిస్తే ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.అలాగే, తాడేపల్లిలో వైఎస్సార్‌సీపీ కార్యాలయ నిర్మాణం కోసం తమ ప్రభుత్వ హయాంలో రెండెకరాల భూమిని కేటాయించామని అంబటి తెలిపారు. అయితే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మాణం పూర్తయ్యే దశలో భవనాన్ని కూల్చివేశారని ఆరోపించారు. కోర్టు నోటీసు ఇవ్వాలని ఆదేశించినప్పటికీ వాటిని పట్టించుకోలేదని అన్నారు. ఆ స్థలాన్ని వెనక్కి తీసుకుంటామని తహసీల్దార్ నోటీసు ఇచ్చారని, స్మశానవాటిక కోసం భూమిని స్వాధీనం చేసుకుంటామని అందులో పేర్కొన్నారని తెలిపారు. ఇదే సమయంలో చంద్రబాబు నివాసానికి అనుమతులు లేవని తాము ఆరోపిస్తున్నప్పటికీ, ఆయన కోర్టును ఆశ్రయించి ఇంటి కూల్చివేతను అడ్డుకున్నారని విమర్శించారు. ఈ అంశంపైనా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు అంబటి రాంబాబు తెలిపారు. ప్రజలు తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను నామినేషన్ దశలోనే అడ్డుకునేందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆ పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. రిజర్వేషన్ స్థానాల్లో పోటీ చేసే తమ పార్టీ అభ్యర్థులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అధికారులు ఉద్దేశపూర్వకంగా జారీ చేయడం లేదని ఆయన విమర్శించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతోనే అధికారులు ఇలా వ్యవహరిస్తున్నారని అంబటి ఆరోపించారు. తహసీల్దార్లకు ఫోన్ చేసి ధ్రువపత్రాలు ఇవ్వొద్దని చెప్పే స్థాయికి చంద్రబాబు, లోకేశ్ దిగజారారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ విషయంపై గుంటూరు జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశామని, వెంటనే సర్టిఫికెట్లు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు. సర్టిఫికెట్లు అందకపోవడం వల్ల నామినేషన్లు తిరస్కరణకు గురైతే ప్రజా ఉద్యమం చేపడతామని అంబటి హెచ్చరించారు.ఇదే సమయంలో, తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయం అంశాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. గతంలో తమ ప్రభుత్వం పార్టీ కార్యాలయం కోసం రెండెకరాల భూమిని కేటాయించిందని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్మాణంలో ఉన్న భవనాన్ని కూల్చివేసిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ స్థలాన్ని శ్మశానవాటిక కోసం స్వాధీనం చేసుకుంటున్నట్లు తహసీల్దార్ నోటీసులు ఇచ్చారని తెలిపారు. చంద్రబాబు నివాసానికి అనుమతులు లేవని ఆరోపణలు ఉన్నా, ఆయన కోర్టును ఆశ్రయించి కూల్చివేతను అడ్డుకున్నారని విమర్శించారు. ఈ అంశంపైనా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

ప్రతిపక్ష వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఐటీడీపీ విభాగంపై నారా లోకేశ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీకి, ప్రభుత్వానికి మధ్య ఐటీడీపీ ఒక వారధిగా నిలవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజలకు వివరిస్తూనే, సోషల్ మీడియాలో ప్రత్యర్థులు చేసే అసత్య ప్రచారాలను ఆధారాలతో సహా తిప్పికొట్టాలని స్పష్టం చేశారు.ఐటీడీపీ కమిటీల నియామక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని లోకేశ్ ఆదేశించారు. విభాగంలోని ప్రతి సభ్యుడిని 'మై టీడీపీ యాప్'తో అనుసంధానించాలని స్పష్టం చేశారు. పార్టీలోని ఇతర విభాగాలతో సమన్వయం చేసుకుంటూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఐటీడీపీ మరింత పటిష్ఠంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ముఖ్యనేత చింతకాయల విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.ద34 శాతం బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని మంత్రి నారా లోకేశ్ మరోసారి స్పష్టం చేశారు. ఈరోజు(గురువారం) మీడియాతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో మాట్లాడుతూ.. నెల్లూరు మేయర్ అభ్యర్థిని వైసీపీ ప్రకటించిందంటే.. ఎంత అవగాహనారాహిత్యంలో ఉందో అర్థమవుతోందన్నారు. రిజర్వేషన్లు ఖరారు చేయకుండానే అభ్యర్థులను ఎలా ప్రకటిస్తామని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై తాము చాలా స్పష్టంగా ఉన్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి బీసీలే వెన్నెముకని చెప్పుకొచ్చారు. సుప్రీంకోర్టులో ఏం జరుగుతుందనేది రేపు(శుక్రవారం) తెలుస్తుందన్నారు.సుప్రీంకోర్టులో నిర్ణయం వెలువడిన వెంటనే షెడ్యూల్ వస్తుందని.. అక్టోబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. స్థానిక ఎన్నికలు పూర్తైన తరువాత నియామక పదవులపై దృష్టి సారిస్తామన్నారు. కార్పొరేషన్ చైర్మన్ల పనితీరును సమీక్షించి రెన్యువల్ విషయం ఆలోచిస్తామని తెలిపారు. ఏదైనా స్థానిక ఎన్నికలు పూర్తైన తరువాతే నియామక పదవుల విషయం గురించి ఆలోచిస్తామన్నారు. తామైతే ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని.. రిజర్వేషన్లు రొటేషన్ కావాలి కదా అని అన్నారు. తప్పనిసరిగా రిజర్వేషన్లు రొటేషన్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.లక్ష్యాన్ని చేరుకోవాలంటే కడియం నర్సరీ రైతులతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి రైతు భాగస్వామ్యం, సహకారం ఎంతో అవసరమన్నారు. తూర్పుగోదావరి జిల్లా కడియపులంకలో బుధవారం సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో చేపట్టనున్న భారీ స్థాయి మొక్కల పెంపకం, సేకరణ కార్యక్రమాలపై నర్సరీ రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ "2026--27 ఆర్థిక సంవత్సరంలో సుమారు 10 కోట్ల మొక్కలను నర్సరీల్లో సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 500 నుంచి 1,000 నర్సరీల వరకు అవసరమవుతాయి. రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం పెంపునకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుంది. పట్టణాలు, రహదారులు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలతో పాటు ప్రభుత్వ శాఖల పరిధిలోని ఖాళీ స్థలాలను గుర్తించి విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడుతున్నాం. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ భూములు, పట్టణాల్లోని ఓపెన్ స్పేస్‌లను సైతం హరిత ప్రాంతాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

# రైతులపై కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి

కాంగ్రెస్ నేతల అవినీతితో సింగరేణికి లాభాలు తగ్గిపోయాయని మండిపడ్డారు.సింగరేణి లాభాల్లో కార్మికులకు న్యాయమైన వాటా ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో సింగరేణిలో బొగ్గు ప్రొడక్షన్ పెరిగితే, కాంగ్రెస్ నేతల జోక్యంతో సింగరేణిలో ప్రొడక్షన్ తగ్గిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారురాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆందోళన చేస్తున్నారు. దీనింతటికీ కారణం కాంగ్రెస్ పాలన. సింగరేణిని కుంభకోణాలు గనిని చేశారు' అంటూ ఆరోపించారు.ఈరోజు(గురువారం, అక్టోబర్8వ తేదీ) తెలంగాణ భవన్‌లో సింగరేణి నేతలతో హరీష్‌రావు సమావేశం నిర్వహించారు. సింగరేణి బొగ్గు నిల్వలు, థర్మల్ పవర్ ప్లాంట్ల విద్యుత్ ఉత్పత్తి తదితర అంశాలపై నేతలతో సమావేశం నిర్వహించారు.అనంతరం మీడియాతో మాట్లాడిన హరీష్‌రావు.. సింగరేణి కార్మికుల సమస్యలపై కార్యాచరణను ప్రకటించారు. దీనిలో భాగంగా 14వ తేదీన సింగరేణి కార్మికుల గర్జన పేరుతో భారీ బహిరంగ నిర్వహించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. సింగరేణి కార్మిక గర్జన సభకు టిఆర్ఎస్ వర్కింగ్ పార్టీ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు.గతంలో సింగరేణి బొగ్గు గనులను బీఆర్ఎస్ బృందం సందర్శించింది. థర్మల్ పవర్ ప్లాంట్లను బీఆర్ఎస్ బృందాలు ఇప్పటికే సందర్శించి అక్కడ సమస్యలు తెలుసుకున్నాయి. తాజాగా సింగరేణి నేతలతో సమావేశమైన హరీష్.. సింగరేణి సమస్యలపై పోరుబాట పట్టనున్నట్లు తెలిపారు. 14వ తేదీన సింగరేణి కార్మిక గర్జన పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారుపంటలు కాపాడుకునేందుకు జూరాల ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేయాలని ఆందోళన చేసిన రైతులపై పోలీసులు కేసులు నమోదు చేశారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా మండిపడ్డారు. ఇది ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని, అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' ఖాతా వేదికగా స్పందించారు.'కళ్ల ముందే ఎండుతున్న పంటలకు నీరివ్వమని అడిగిన రైతులపై కేసులు పెట్టడం సిగ్గుచేటు. రేవంత్ రెడ్డి పాలనలో రైతుల చేతులకు బేడీలు వేయడం, పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టడం పరిపాటిగా మారింది" అని హరీశ్ రావు విమర్శించారు. వారి చేతగానితనం వల్ల పంటలకు నీరందకపోతే, కడుపు మండి నిలదీసిన రైతులపై అక్రమ కేసులు బనాయిస్తారా? అని ప్రశ్నించారు. కృష్ణాలో నీటి ప్రవాహాలు ఉన్నప్పుడు నీటిని లిఫ్ట్ చేయకుండా ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించి, ఇప్పుడు రైతులను శిక్షిస్తున్నారని ఆరోపించారు."ఇది ప్రజా పాలన కాదు. ప్రజా పీడన. తప్పు ప్రభుత్వం చేస్తే శిక్ష రైతులు అనుభవించాలా?" అని హరీశ్ రావు నిలదీశారు.

## కరువు కోరల్లో దేవనకొండ..

# కరువు ప్రకటన కోసం రైతుల పోరుబాట!





- దేవనకొండలో రెండో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు
- కరువు పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే నిర్ణయం తీసుకోవాలి
- రైతులు, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని వామపక్షాల డిమాండ్
- దీక్షలకు జనసేన, ఎమ్మార్పీఎస్ సంఘీభావం

**దేవనకొండ, అక్టోబర్ 8 (స్ఫూర్తి పత్రిక):** దేవనకొండ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులు, వ్యవసాయ కూలీలు, మండల ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. కరువు పరిస్థితులు తీవ్రంగా ఉన్నప్పటికీ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని దీక్షలో పాల్గొన్న నాయకులు విమర్శించారు.సీపీఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు అధ్యక్షతన రెండో రోజు దీక్ష కార్యక్రమం నిర్వహించారు. సీపీఎం జిల్లా నాయకుడు బి. వీరశేఖర్, వైఎస్సార్సీపీ మాజీ మండల కన్వీనర్ కిట్టు దీక్షను ప్రారంభించి మాట్లాడారు. దేవనకొండ మండలంలో కరువు ప్రభావంతో రైతులు, వ్యవసాయ కూలీల ఉపాధి తీవ్రంగా దెబ్బతిందని వారు పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో మండల ప్రజలు ఈ ఏడాది జీవనం సాగించడమే కష్టంగా మారిందని, కరువు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం వెంటనే మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరారు.

### పంటలు ఎదగని పరిస్థితి

మండలంలోని పలు గ్రామాల్లో వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఆశించిన స్థాయిలో ఎదగలేదని నాయకులు తెలిపారు. పంట మొక్కలు ఎదగక ఎండిపోయి వాలిపోతున్న పరిస్థితుల్లో దిగుబడి ఎలా వస్తుందని ప్రశ్నించారు. సాగు కోసం రైతులు పెట్టిన పెట్టుబడులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.కరువు పరిస్థితులను కేవలం సాంకేతిక అంశాల ఆధారంగా కాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని వారు కోరారు. అధికారులు మండలంలోని గ్రామాల్లో పర్యటించి పంటల పరిస్థితిని, వర్షాభావ ప్రభావాన్ని ప్రత్యక్షంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు.రైతులు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితుల్లో ప్రభుత్వం లెక్కలు, విధివిధానాలకే పరిమితం కాకుండా వారికి అవసరమైన సహాయాన్ని అందించాలని కోరారు. జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులు దేవనకొండ మండలంలో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను తెలుసుకుని కరువు మండలంగా ప్రకటించే దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### కరువు ప్రకటించకపోతే ఉద్యమం ఉధృతం

దేవనకొండ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంతో పాటు కరువు పరిహారం అందించాలని, కరువు సహాయక చర్యలు చేపట్టాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే గ్రామ గ్రామాన రైతులను సమీకరించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.రైతుల పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకుని తక్షణమే స్పందించాలని, పంటలు దెబ్బతిన్న రైతులకు తగిన పరిహారం అందించి వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని కోరారు.

### దీక్షలకు జనసేన, ఎమ్మార్పీఎస్ సంఘీభావం

వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు జనసేన, ఎమ్మార్పీఎస్ మండల నాయకత్వాలు సంఘీభావం ప్రకటించాయి. దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఆయా పార్టీల నాయకులు రైతుల సమస్యకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు.జనసేన పార్టీ సీనియర్ నాయకుడు టీచర్ ఉచ్చిరప్ప, మండల నాయకులు ఆర్మీ రామాంజనేయులు, నందు, బడే సాబ్, చంటి బాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పెద్ద రంగన్న, నాయకులు కోటకొండ పెద్దయ్య, కొత్తపేట మాదన్న మాట్లాడుతూ.. రైతుల శ్రేయస్సు కోసం చేపట్టిన ఈ రిలే నిరాహార దీక్షలకు రాజకీయాలకు అతీతంగా తమ పూర్తి మద్దతు, సంఘీభావం ఉంటుందని తెలిపారు.కరువు మండలంగా ప్రకటించే అంశంపై తమ పరిధిలో జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులను కలిసి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్తామని, రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.



### రెండో రోజు దీక్షలో రైతులు

రెండో రోజు రిలే నిరాహార దీక్షలో తెర్నేకల్, గుడిమిరాళ్ల ప్రాంతాలకు చెందిన రైతులు బజారి, శ్రీనివాసులు, బడే సాబ్, తిమ్మప్ప, కౌలుట్ల తుకారం, మాజీ ఎంపీటీసీ రాముడు, చంద్రన్న, మహేశ్వరయ్య, హరిప్రసాద్, మాదన్న తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సీపీఎం, సీపీఐ నాయకులు అశోక్, యూసుఫ్ బాషా, భాస్కర్, రామాంజనేయులు, పెద్దన్నతదితరులు దీక్షా కార్యక్రమంలో పాల్గొన్నారు.దేవనకొండ మండలంలోని వర్షాభావ పరిస్థితులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతుల పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని దీక్షా శిబిరం నుంచి నాయకులు కోరారు.

# ప్రవేట్ ఫైనాన్స్ కంపెనీలు ఇంటికి వచ్చి బెదిరిస్తే

# పోలీసులకు పిర్యాదు చేయండి,కేసు నమోదు చేయండి

### ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షులు కె. బలరాం

(స్ఫూర్తి పత్రిక) అక్టోబర్ 08 : కాల్ మనీ, ఇన్స్టెంట్ మనీ, లోన్ యాప్స్, అధిక వడ్డీలు వసూలు చేసే డైలీ ఫైనాన్స్ వ్యాపార సంస్థల హింసలకు, వేధింపులకు వ్యతిరేకంగా పోరాటం చేద్దాం రండి,అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చిన వారి అప్పులు ఎగ్గొట్టండి, బలవంతపు వసూళ్లకు మీ ఇంటి దగ్గరికి రికవరీ ఏజెంట్లు వస్తే, తాళ్ళతో ఇంటి స్తంభానికి కట్టివేసి, బట్టలు ఊడదీసి గాడిదల మీద ఊరేగించండి. రికవరీ ఏజెంట్ల అరాచకాలు దౌర్జన్యాల గురించి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయండి, వడ్డీ వ్యాపారస్తుల చేతుల్లో మోసపోయిన బాధితులకు అండగా, వడ్డీ వ్యాపారస్తుల వ్యతిరేక పోరాట కమిటీ ఉంటుంది. వడ్డీ వ్యాపారస్తుల వ్యతిరేక ఉద్యమాన్ని ఉధృతం చేయండి, రాజ్యాంగం ప్రసాదించిన జీవించే హక్కును కాపాడుకోండి, లోన్ యాప్ నిర్వాహకుల ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోయి అధిక వడ్డీలకు అప్పులు తీసుకున్నవారు వడ్డీలు చెల్లించలేక, జీవితం మీద విరక్తి కలిగి ఆత్మహత్యలు చేసుకుని చాలామంది చనిపోయారు, తల్లిదండ్రులు అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుని చనిపోతే,వారి పిల్లలు అనాథులవుతున్నారు. వారి చావులకు లోన్ యాప్, కాల్ మనీ ఇన్స్టెంట్ ,మనీ నిర్వాహకులదే పూర్తి బాధ్యత, అప్పు తీసుకున్న వాళ్ళు ఆత్మహత్యలు చేసుకుని చనిపోవడానికి ప్రధాన కారకులైన బ్యాంకు ఫైనాన్స్ కంపెనీలు డబ్బులు వసూలు చేయడానికి నియమించుకున్న గుండాల గుంపు అయిన రికవరీ ఏజెంట్ల పైన హత్య కేసులు, హత్య ప్రయత్నం కేసులు, వేధింపుల కేసులు, బాధితుల బలవంతపు మరణాలకు కారకులుగా భావిస్తూ రికవరీ ఏజెంట్ల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి, భర్తకు లోన్ ఇస్తే రికవరీ ఏజెంట్లు భార్యను లైంగికంగా వేధించడము ఎంతవరకు సమంజసం? అప్పులు తీసుకున్న వాళ్ళ భార్యల ఫోటోలను న్యూడ్ గా మార్ఫింగ్ చేసి, ఇతరులకు షేర్ చేయడం వలన అవమానం తట్టుకోలేక చాలామంది మహిళలు బలవంతపు చావులకు పాల్పడుతూ, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు .భర్త అప్పు తీసుకుంటే,భర్త లేని సమయంలో రికవరీ ఏజెంట్లు వారి ఇంటికెళ్లి ఆడవారితో,అసభ్యంగా ప్రవర్తిస్తూ, లైంగిక వేధింపులకు పాల్పడుతూ, వారిని బెదిరిస్తూ, లొంగ తీసుకుంటూ, వడ్డీలకు అప్పు తీసుకున్న వారి భార్యలపై అత్యాచారాలు చేస్తున్నారు రికవరీ ఏజెంట్లు. అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చిన వారి హింసలు తట్టుకోలేక బలవంతపు చావులకు పాల్పడుతున్నారు, రికవరీ ఏజెంట్లు తన పట్ల అసభ్యంగా ప్రవర్తించిన తీరు గురించి కట్టుకున్న భర్తకు చెప్పుకోలేక, అర్ధాంతరంగా జీవితానికి ముగింపు పలుకుతున్నారు గుట్టుగా బ్రతికే సంసార స్త్రీలు, చాలామంది కుటుంబ స్త్రీల చావులకు లోన్ యాప్, కాల్ మనీ, రికవరీ ఏజెంట్లే కారకులు. అప్పులు ఇచ్చిన వాళ్లు ఓపిగ్గా, అప్పులు తీసుకున్నవారు ఇచ్చినప్పుడు తీసుకోవాలి, అంతేగాని అప్పు తీసుకున్న వాళ్లను అవమానం చేసి వేధిస్తే, సమాజంలో వారికి గౌరవం మర్యాదలు లేకుండా పోతాయి, అటువంటి వారికి అప్పు పుట్టదు,అప్పులు ఇచ్చిన వారి బాకీలు తిరిగి తీర్చలేరు, కాలేజీ పిల్లలు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు తెలియకుండా స్మార్ట్ ఫోన్ కొనుగోలు కోసం లోన్ యాప్ ద్వారా లోన్ తీసుకుని, తిరిగి చెల్లించలేక, బ్యాంకులు ఫైనాన్స్ కంపెనీలు అనధికారికంగా నియమించుకున్న రికవరీ వేజంట్ల వేధింపులు భరించలేక, ఎంతో మంది విద్యార్థులు యువకులు ఆత్మ హత్యలు చేసుకున్నారు. ఇంటి పైన లోన్లు అధిక వడ్డీలకు ఇస్తూ, లోన్ అమౌంట్ ఇచ్చేటప్పుడు బ్యాంకు వారు, ఫైనాన్స్ వ్యాపారస్తులు చాలా మర్యాదగా ఎండలో నుంచి వచ్చారు, మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ, కూల్ డ్రింక్స్ తాగండి అంటూ ఆఫర్ ఇస్తారు. తర్వాత మీ దగ్గర రక్తం పిండుకుని తాగుతారు జాగ్రత్త,మీరు మిమ్మల్ని నమ్ముకున్న మీ కుటుంబం యావత్తు ఆత్మహత్యలు చేసుకుని చచ్చే పరిస్థితి కల్పిస్తారు. వడ్డీలకు వడ్డీలు, చక్ర వడ్డీ, బారు వడ్డీ, నడ్డి విరిగేలాగా రికవరీ ఏజెంట్లు బలవంతపు వసూలు చేస్తారు, సకాలంలో ఇ.వి.× చెల్లించని వారినీ అవమాన పరుస్తూ, వేధిస్తూ, వారి బండ్లను మోటార్ బైకులను కారులను, నడిరోడ్డులో అందరూ చూస్తుండగా, బూతు మాటలు మాట్లాడుతూ, మోటార్ సైకిల్ ను ,కార్లను బలవంతంగా గుంజుకుని లాక్కుని పోతున్నారు. అందరి సమక్షంలో ఇటువంటి సంఘటనలు జరగడంతో, తోటి వారి దగ్గర చులకన భావానికి గురి కావడంతో, బండ బారిన జీవితాన్ని మోయలేక, కష్టాల బారిన పడినవారు, చిన్న చిన్న నేరాలకు, దొంగతనాలకు, మోసాలకు, కిరాయి హత్యలు చేసే హంతకులుగా, గుండాలుగా, రౌడీలుగా మారిపోతున్నారు. మరికొందరు బ్రతుకు మీద ఆశ చాలించుకుని చావులను ఆశ్రయిస్తున్నారు. బజారులో చిరు వ్యాపారులు, తోపుడు బండ్ల పైన పళ్ళు కూరగాయలు అమ్మేవారు, డైలీ ఫైనాన్స్ కింద నూరు రూపాయలు తీసుకుంటే, సాయంకాలం అయ్యేసరికి 30 రూపాయలు అపరాధ వడ్డీ రుసుము చెల్లించాలి. లోన్ యాప్, కాల్ మనీ, ఇన్స్టెంట్ మనీ,వీరి అక్రమ వడ్డీ వ్యాపారానికి రిజిస్ట్రేషన్ ఉండదు. ఇదంతా పెద్ద మాఫియా నడిపిస్తుంది. వీరి దగ్గర అప్పు తీసుకున్న వారు దుర్మార్గులైన వడ్డీ వ్యాపారస్తులను వారి రికవరీ ఏజెంట్లను ఎదిరిస్తే,ప్రశ్నిస్తే వీళ్ళ దగ్గర పనిచేస్తున్న మెదడులేని గుండాలు, రోజు కూలోల్లు లేబర్ గాళ్లు,హత్యలు చేయడానికి కూడా వెనకాడరు.శవాలను మాయం చేస్తారు,ఈ విషయంపై వివిధ పోలీస్ స్టేషన్లకు వెళ్లి బాధితులు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోరు, ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల పై ఉక్కు పాదం మోపాల్సిన పాలకులు సరైన చట్టాలు తీసుకురాలేక మోసగాళ్లకు పరోక్షంగా సహాయ సహకారాలు అందిస్తున్నారు, సంఘ వ్యతిరేక శక్తులు ఇటువంటి అక్రమ వడ్డీ వ్యాపారాలు చేపట్టి, అనతికాలములోనే లక్షాధికారులయ్యారు. వీళ్ళ దగ్గర అధిక వడ్డీలకు అప్పులు తీసుకున్నవారు ఆత్మ హత్యలు చేసుకుని చనిపోతున్నారు, మంత్రులు.ఎమ్మెల్యేలు ఎంపీలు వివిధ రాజకీయ పార్టీల నాయకుల సపోర్టు అక్రమ వడ్డీ వ్యాపారస్తులకు పుష్కలంగా ఉందనేది బహిరంగ రహస్యం, రాజకీయ నాయకుల కనుసన్నలలో అధిక వడ్డీల వ్యాపారాలు జరుగుచున్నాయి, పోలీసులు కూడా అధిక వడ్డీలు వసూలు చేసే పేరిట ప్రజలను వేధించే ఫైనాన్స్ కంపెనీల జోలికి పోవడం లేదు.అందుకే ఇన్ని చావులు, ఫైనాన్స్ వేధింపుల చావులకు చరమగీతం పాడాలంటే పదునైన చట్టాలు రావాలి, పాకిస్తాన్ దేశానికి చెందిన ఐఎస్ఐ తీవ్రవాదుల కంటే, ఫైనాన్స్ తీవ్రవాదులు చాలా పెద్ద ప్రమాదకర నేరస్తులు,విదేశీ తీవ్రవాదులతో దేశానికి ప్రమాదం జరిగితే,వడ్డీ వ్యాపారస్తులతో దేశంలో ఉండే ప్రజలందరికీ మానవ మనుగడకే ప్రమాదం. ప్రజల జీవించే హక్కును అడుగడుగునా చంపేస్తున్నారు. రాజ్యాంగంలో రాసుకున్న 21వ ఆర్టికల్ ప్రకారం జీవించే హక్కును కాలరాస్తున్నారు.

# రజకుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం



నంద్యాల(స్ఫూర్తి పత్రిక) అక్టోబర్ 08 : .వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రజక విభాగం తన సేవలను గుర్తించి రజక విభాగం నంద్యాల జిల్లా అధ్యక్షుడిగా ఆల్వకొండ మద్దిలేటి ఎంపిక నంద్యాలజిల్లా రజకుల సంక్షేమంకోసం,హక్కులు,రాయితీలు కోసం,అభ్యున్నతి కోసం దశాబ్దాలుగా నిరంతరం పోరాడుతూ, రజకుల సమస్యలపై న్యాయపోరాటాలు చేసి రజకులకు నిరంతరం సేవలు చేస్తూ రజకులు ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలానే చాకిరేవు కాదు చదువుకుందాం, అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు, రజకులను చైతన్యం చేయడం, చాలీచాలని వేతనాలతో, వేతనాలు పెంచమంటే గ్రామ బహిష్కరణలు, రజక మహిళలపై లైంగిక వేధింపులు, సమాజంలో చిన్న చూపుకు గురవుతూ రజకులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో ఆలవ కొండ మద్దిలేటి రజక సొసైటీలో గ్రామ గ్రామాన ఏర్పాటు చేసి వారి అభ్యున్నతకు కృషి చేశారు. ఇతని సేవలను గుర్తించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రజక విభాగం నంద్యాల జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేయడంపై రజక నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతాల నుంచి జిల్లా స్థాయి వరకు రజకులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులు, అన్యాయాలు, దౌర్జన్యాలపై చిన్నమద్దిలేటి నిరంతరం స్పందిస్తూ రజకులకు అండగా నిలుస్తున్నారని నాయకులు తెలిపారు. రజకుల హక్కుల పరిరక్షణతో పాటు వారి ఆర్థిక, రాజకీయ, సామాజిక, విద్యాపరమైన అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు, ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ సేవలను గుర్తించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అలవ కొండ మద్దిలేటిని నంద్యాల జిల్లా రజక విభాగం అధ్యక్షుడిగా నియమించడం పట్ల రజక సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆలవ కొండ మద్దిలేటి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించినందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, బనగానపల్లె నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి, నంద్యాల మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆళ్లగడ్డ గంగుల ప్రభాకర్ రెడ్డి లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.గతంలో రజకుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించామని, ప్రస్తుతం తనపై మరింత బాధ్యత పెరిగిందని అలవ కొండ మద్దిలేటి అన్నారు. రజకుల అభ్యున్నతితో పాటు పార్టీ అభివృద్ధి, పార్టీ శ్రేయస్సు కోసం తన శక్తి మేరకు, ఎలాంటి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.రజకులలో ఐక్యతను పెంపొందించి, యువత విద్య, ఉపాధి అవకాశాల వైపు ముందుకు సాగేందుకు కృషి చేస్తానని, రజకుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడేలా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అవకాశాలపై అవగాహన కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. మిడ్తూరు మండలం చెరుకు చెర్ల గ్రామానికి చెందిన రజక మహిళపై దాడి చేయడం అమానుషమని సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. బాధితులకు న్యాయం జరగకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని ఆయన పేర్కొన్నారు.

**సన్మానం:**

అలవ కొండ మద్దిలేటి నంద్యాల జిల్లా రజక విభాగం అధ్యక్షుడిగా ఎంపికైన సందర్భంగా నంద్యాలలో మడివాల మాచిదేవ రజక విద్యాసేవ సంస్థ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి రాము ఆధ్వర్యంలో రజక నాయకులు, కార్యకర్తలు ఆయనను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పూలమాలలు వేసి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాము, కార్యవర్గ సభ్యులు నాగ శేషు, మధు, సుబ్బరాయుడు, నాగభూషణం, రంగనాయకులు తదితర రజక నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆల్వ కొండ మద్దిలేటికి అభినందనలు తెలిపారు."రజకుల హక్కుల కోసం పోరాటం -- రజకుల అభ్యున్నతే లక్ష్యం" అనే సంకల్పంతో ముందుకు సాగుతామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## తెలంగాణను బీజేపీ టార్గెట్ చేసింది.. 92 లక్షల ఓట్లు తొలగించారంటూ మహేశ్ ఆరోపణలు

మోదీ ప్రభుత్వం ఏ విధంగా వ్యవహరిస్తుందో దేశ ప్రజలు గమనిస్తున్నారని.. ఇప్పటికైనా దేశ ప్రజలు మేల్కొవాలని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. లోక్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలో ఉండడానికి మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని సీఈసీ జ్ఞానేష్ ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో యథేచ్ఛగా ఓట్ చోరీ జరుగుతోందని ఆరోపణలు గుప్పించారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్నామన్నారు.

## డిజిటల్ బ్యాంకింగ్ పై అవగాహన కార్యక్రమం



తుగ్గలి (స్ఫూర్తి పత్రిక) అక్టోబర్ 08 : నాబార్డ్ ఆధ్వర్యంలో,ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ వారి సహకారంతో గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లిటరసీ అవగాహన సదస్సును గురువారం రోజున మండల పరిధిలోని గల గిరిగేట్ల గ్రామం నందు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఫైనాన్షియల్ లిటరసీ కౌన్సిలర్ హాజరై గ్రామస్తులకు బ్యాంకింగ్ సేవలు,డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తుగ్గలి ఏపీజీబి బ్రాంచ్ మేనేజర్ జలజ మాట్లాడుతూ ప్రతి కుటుంబం బ్యాంక్ ఖాతా కలిగి ఉండాలని, పొదుపు అలవాటు చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా బ్యాంకు అందిస్తున్న లోన్ మరియు వాటి వడ్డీ తదితర వాటి గురించి మేనేజర్ గ్రామ ప్రజలకు వివరించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ప్రయోజనాలను వివరించారు.అలాగే యూపీఐ,ఫోన్ పే,గూగుల్ పే,నెట్ బ్యాంకింగ్ ద్వారా నగదు రహిత లావాదేవీలు చేసే విధానం,తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు.ఎవరైనా ఫోన్ చేసి బ్యాంక్ వివరాలైనా ఓటిపి,ఏటీఎం పిన్ అడిగితే ఇవ్వవద్దని,ఆన్ లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అనుమానాస్పద కాల్స్ వస్తే వెంటనే బ్యాంక్ కు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు,సిబ్బంది,బ్యాంకు ఖాతాదారులు,బిజినెస్ కరస్పాండెంట్ గంగాధర,పుల్లయ్య,గ్రామ పెద్దలు,మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు



తుగ్గలి (స్ఫూర్తి పత్రిక) అక్టోబర్ 08 : పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా తుగ్గలి మండల పరిధిలోని గల రాంపల్లి గ్రామంలో రూ.30 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మండల టీడీపీ అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు గురువారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే పల్లె పండుగ ద్వారా ప్రతి గ్రామానికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్నామన్నారు.పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ చొరవతో మండలంలోని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు,డ్రైనేజీలు, తాగునీటి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని,రాంపల్లి గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ జయరాముడు, ఫీల్డ్ అసిస్టెంట్ హేమాద్రి నాయుడు,గ్రామ టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో ఏపీజేపీఎస్ నాయకులకు ఘన సన్మానం






డోన్ (స్ఫూర్తి పత్రిక) అక్టోబర్ 08 : హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక రవీంద్రభారతిలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల పరిరక్షణ సమితి (ఏపీజేపీఎస్) నాయకులకు ఘన సన్మానం జరిగింది.పీపుల్ మీడియా పాయింట్ న్యూస్ ఛానల్ సీఈవో పి. సంపత్ కుమార్ రెడ్డి, రాజారెడ్డి ఆధ్వర్యంలో ఏపీజేపీఎస్ నాయకులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ – జర్నలిస్టుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం ఏపీజేపీఎస్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘటితంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అనంతరం ఏపీజేపీఎస్ నాయకులు మాట్లాడుతూ – తమను సన్మానించిన పీపుల్ మీడియా పాయింట్ న్యూస్ ఛానల్ సీఈవో పి. సంపత్ కుమార్ రెడ్డి, రాజారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం భవిష్యత్తులోనూ మరింత చురుకుగా పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీజేపీఎస్ నాయకులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

### లారీ ఢీకొని కారు బోల్తా

### ఒకరు మృతి ,ముగ్గురి పరిస్థితి విషమం.





తుగ్గలి (స్ఫూర్తి పత్రిక) అక్టోబర్ 08 : : తుగ్గలి మండల పరిధిలోని గల రాతన గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై గురువారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మంత్రాలయం నుండి బయలుదేరి గుత్తి వైపుకు వెళుతున్న కేఏ40ఎన్ 6687 కారు,ఎదురుగా పత్తికొండ వైపు వెళ్తున్న జిజె03సియు 6474 లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి.లారీ వేగంగా ఢీకొనడంతో కారు అదుపుతప్పి రోడ్డుపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు, మరో ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు తుగ్గలి పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను హుటాహుటిన పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న వెంటనే పత్తికొండ రూరల్ సీఐ పెద్దయ్య నాయుడు,తుగ్గలి ఎస్ఐ నరేష్, జొన్నగిరి ఎస్సై మల్లికార్జున మరియు పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి జరగడానికి గల కారణాలను పోలీసు అధికారులు పరిశీలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మద్యం దుకాణాలకు లాటరీ

### 16 దుకాణాలకు కేటాయింపు



నంద్యాల(స్ఫూర్తి పత్రిక) అక్టోబర్ 08 : నంద్యాల జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియను గురువారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించారు. జిల్లాలో నోటిఫై చేసిన 27 దుకాణాలకు 19 దుకాణాలకు దరఖాస్తులు అందగా, నిబంధనల ప్రకారం 16 దుకాణాలకు లాటరీ ద్వారా కేటాయింపులు చేపట్టారు.జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్ పర్యవేక్షణలో, అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ ఆర్. హనుమంతరావు సమక్షంలో లాటరీ నిర్వహించారు. నాలుగు లేదా అంతకంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చిన దుకాణాలకు మాత్రమే లాటరీ నిర్వహించారు. బనగానిపల్లెకు చెందిన రెండు దుకాణాలకు ఇద్దరేసి, కోవెలకుంట్లలోని ఒక దుకాణానికి ఒక దరఖాస్తు మాత్రమే రావడంతో వాటికి లాటరీ నిర్వహించలేదు. తదుపరి చర్యలు నిబంధనల మేరకు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు

## రక్తంలో షుగర్ వేగంగా పెరుగుతుందా అయితే వీటిని తినండి



రక్తంలో చక్కెర పెరుగుదల అనేది ఒక తీవ్రమైన ఆరోగ్య సమస్య. ఇది మధుమేహం వంటి అనేక తీవ్రమైన వ్యాధులకు కారణమవుతుంది. మీ రక్తంలో చక్కెర వేగంగా పెరుగుతుంటే సరైన ఆహారపు అలవాట్లు (Foods For Diabetics), ఆరోగ్యకరమైన జీవనశైలి ద్వారా దీనిని చాలా వరకు నియంత్రించవచ్చు.కొన్ని ఆహారాలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. మీరు మీ బ్లడ్ షుగర్‌ని నియంత్రించుకోవాలనుకుంటే ఈ ఆర్టికల్ చదవాల్సిందే.పప్పులు- బీన్స్ పప్పులు- బీన్స్ లో ప్రోటీన్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఈ రెండు పోషకాలు రక్తంలో చక్కెరను నెమ్మదిగా పెంచడానికి అనుమతిస్తాయి. ఇది కాకుండా పప్పులు, బీన్స్ తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి. అంటే అవి మీ రక్తంలో చక్కెర స్థాయిని అకస్మాత్తుగా పెరగనివ్వవు.పచ్చని ఆకు కూరలు పచ్చని ఆకు కూరల్లో విటమిన్లు, ఖనిజాలు, పీచు సమృద్ధిగా ఉంటాయి. ఈ కూరగాయలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. మీ శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి.విదేశీయులకు పిల్లల దత్తతపై చైనా సంచలన నిర్ణయంఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు అధికంగా ఉండే ఆహారం చేపలు, వాల్‌నట్‌లు, చియా గింజలు వంటి ఆహారాలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఈ కొవ్వు ఆమ్లాలు ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడంలో, రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి.ఫైబర్ అధికంగా ఉండే పండ్లు ఆపిల్, పియర్, బెర్రీస్ వంటి పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ఈ పండ్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఫైబర్ మీ శరీరం చక్కెరను నెమ్మదిగా గ్రహించడంలో సహాయపడుతుంది. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు.పెరుగుజి పెరుగులో ప్రోటీన్లు, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఈ రెండు పోషకాలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా పెరుగులో ఉండే ప్రోబయోటిక్స్ మీ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో కూడా సహాయపడతాయి.

## ఎలక్ట్రిక్ సన్‌రూఫ్‌తో అదిరిపోతున్న కొత్త వేరియంట్




హ్యుందాయ్ మోటార్ ఇండియా తమ అప్‌డేట్ చేసిన 'వెన్యూ ఈప్లస్' వేరియంట్‌ను భారత మార్కెట్‌లో విడుదల చేసింది. దీని ధర రూ.8.23 ??లక్షలతో ప్రారంభమవుతుంది. కొత్త వేరియంట్ జోడింపుతో ఈ లైనప్‌లోమొత్తం వెన్యూ వేరియంట్‌ల సంఖ్య పదికి చేరింది.'వెన్యూ ఈప్లస్' మోడల్‌ను ఎలక్ట్రిక్ సన్‌రూఫ్, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ ప్యానెల్, అడ్జస్టబుల్ ఫ్రంట్, రియర్ హెడ్‌రెస్ట్ వంటి సరికొత్త ఫీచర్లతో అప్‌డేట్ చేశారు. ఇక కార్ ఇంటీరియర్ విషయానికి వస్తే 60:40 స్ప్లిట్ వెనుక సీట్లు, వీటికి టూస్టెప్ రిక్లైన్ ఫంక్షన్ ఇచ్చారు. ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు ప్రయాణికులకు భద్రత కల్పిస్తాయి. డే అండ్ నైట్ అడ్జస్టబుల్ ఇన్‌సైడ్ రియర్ వ్యూ మిర్రర్, ప్యాసింజర్లు అందరికీ త్రీ-పాయింట్ సీట్ బెల్ట్, ఈఎస్‌సీ, హిల్ స్టార్ట్ అసిస్ట్ కంట్రోల్ వంటి ఫీచర్లు కూడా ఉన్నాయి.ఇక ఇంజిన్ గురించి చెప్పుకోవాలంటే 'వెన్యూ ఈప్లస్' 1.2-లీటర్ ఎన్ఏ పెట్రోల్ ఇంజన్‌తో ఐదు-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌తో వస్తుంది. ఇంజిన్ కాన్ఫిగరేషన్ విషయానికి వస్తే.. 82 బీహెచ్‌పీ, 114 ఎన్‌ఎం గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. హ్యుందాయ్ వెన్యూలో ఇప్పటికే ఈ, ఎస్, ఎస్ ప్లస్, ఎస్ ఎగ్జిక్యూటివ్, ఎస్ ప్లస్, ఎస్‌ఎక్స్, నైట్ ఎడిషన్, ఎస్‌ఎక్స్ వేరియంట్లు ఉన్నాయి. కొత్త ఈప్లస్ మోడల్ కావాలంటే 'వెన్యూ ఈ' వేరియంట్‌పై రూ. 29,000 అదనంగా ఖర్చవుతుంది.

## ఇదెక్కడి అరాచకం బ్రో సామ్‌సంగ్ నుంచి

## బడ్జెట్ కిల్లర్ మార్కెట్ షేక్ అవ్వడం పక్కా




టెక్ దిగ్గజ కంపెనీ సామ్‌సంగ్ మార్కెట్‌లో ప్రకంపనలు సృష్టిస్తోంది. వరుసగా గ్యాడ్జెట్లను తీసుకొస్తూ హాట్ టాపిక్‌గా మారుతుంది.కంపెనీ తాజాగా బడ్జెట్ ఫ్లాగ్‌షిప్ ఫోన్ త్వరలో మార్కెట్లో విడుదల చేయబోతోంది. ఫోన్ లాంచ్ చేయడానికి ముందు దాని రెండర్‌లు లీక్ అయ్యాయి. ఇవి ఫోన్ హై క్వాలిటీ గల రెండర్‌లు అని క్లెయిమ్ చేయబడుతోంది. దీని కారణంగా ఫోన్ కలర్ వేరియంట్‌లు కూడా అందుబాటులోకి వచ్చాయి. ఫోన్ నాలుగు కలర్ వేరియంట్‌లలో కనిపించింది. దీని పూర్తి వివరాలు తెలుసుకుందాం.లాంచ్‌కు ఎక్కువ సమయం మిగిలి ఉన్నట్లు కనిపించడం లేదు. ఫోన్‌పై పుకార్లు జోరందుకున్నాయి. ఫోన్ రెండర్‌లు లీక్ అయినట్లు ఆండ్రాయిడ్ హెడ్‌లైన్స్ పేర్కొంది. ఫోన్ డిజైన్, దాని కలర్ వేరియంట్‌లు కూడా వీటిలో స్పష్టంగా కనిపిస్తాయి. నివేదిక ప్రకారం ఫోన్ బ్లూ, గ్రాఫైట్, గ్రీన్, ఎల్లో కలర్స్‌లో లాంచ్ కానుంది.ఫోన్‌కు సంబంధించిన లీక్ అయిన రెండర్‌లను చూస్తే.. ఇది వలె అదే డిజైన్‌ను కలిగి ఉందని చెప్పవచ్చు. అది ఫోన్ వెనుక ప్యానెల్ డిజైన్ కావచ్చు, కెమెరా మాడ్యూల్ కావచ్చు లేదా పంచ్ హోల్ డిస్‌ప్లే కావచ్చు. అయితే, ఫ్రేమ్‌లో కొన్ని మార్పులు కనిపిస్తాయి. కొత్త ఫోన్‌లో ఫ్లాట్ డిజైన్ చూడవచ్చు.స్పెసిఫికేషన్ల గురించి మాట్లాడితే ఫోన్ 6.7 అంగుళాల ప్లస్ డిస్‌ప్లేతో రావచ్చు. ఇది 120 రిఫ్రెష్ రేట్, 1900 %అ౦% పీక్ బ్రైట్‌నెస్ కలిగి ఉంటుంది. దానిపై గొరిల్లా గ్లాస్ విక్టస్ం ప్రొటెక్షణ్ చూడవచ్చు. ఈ ఫోన్ కంపెనీ తాజా ప్రాసెసర్ 2400 తేలికపాటి వెర్షన్‌తో రావచ్చు. ఇది వెనుకవైపు 50 మెగాపిక్సెల్ మెయిన్ కెమెరాను కలిగి ఉండవచ్చు. దానితో పాటు 12-మెగాపిక్సెల్ అల్ట్రావైడ్ లెన్స్, 8 మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్ ఉంటాయి. 3%శ% జూమ్ సామర్థ్యాన్ని టెలిఫోటో లెన్స్‌లో చూడవచ్చు. అలానే ఇందులో 25 వాట్ల వైర్డు ఫాస్ట్ ఛార్జింగ్, 15 వాట్ల వైర్‌లెస్ ఛార్జింగ్ ఫోన్‌లో చూడవచ్చు.

## మురళి మోహన్ కు షాక్

## జయభేరికి నోటీసులు ఇచ్చిన హైడ్రా




హైదరాబాద్ లోని ప్రభుత్వ భూములు, పార్కులు, చెరువులు కబ్జాకు గురికాకుండా ఉండడానికి తెలంగాణ ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేసింది. అనుకున్నట్లుగానే హైడ్రా హైదరాబాద్ లోని అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తోంది.చెరువులను అక్రమించి కట్టిన కట్టడాలను కూల్చేస్తోంది. ఆక్రమణదారులు ఎవరైనా డొంట్ కేర్ అంటూ.. ముందుకెళ్తోంది. ఇప్పటికే 18 ఎకరాల భూమిని అక్రమార్కుల చెర నుంచి విడిపించింది.మాదాపూర్ లో తుమ్మడికుంట చెరువు అక్రమించి కట్టిన ఎన్ కన్వెషన్ కొద్ది రోజుల క్రితం హైడ్రో కూల్చివేసింది. అలాగే దుర్గంచెరువు బఫర్ జోన్, ఎఫ్ టీఎల్ లో ఉన్న నిర్మాణాలకు నోటీసులు ఇచ్చింది. దీంతో హైడ్రాపై ప్రశంసలు కురుస్తున్నాయి. హైడ్రా ఇలానే ముందుకెళ్తే హైదరాబాద్ ను వరదల నుంచి కాపాడుకొవచ్చని నెటిజన్లు సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు.తాజాగా హైడ్రా సిని నటుడు, నిర్మాత, మురళి మోహన్ కు చెందిన జయభేరి షాకిచ్చింది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని రంగళాల్ కుంట చెరువు ఎఫ్ టి ఎల్ మరియు బఫర్ లో నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని నోటీసులు జారీ చేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ భాగీరథమ్మ చెరువును పరిశీలించారు. నోటీసులపై జయభేరీ సంస్థ ఇంకా స్పందించలేదు. అయితే చాలా మంది అక్రమార్కులు చెరువులు కుంటలు కబ్జా చేశారు.ఆ తర్వాత జీహెచ్‌ఎంసీ, ఇరిగేషన్ అధికారులుక లంచాలు ఇచ్చి నిర్మాణాలకు అనుమతి తీసుకున్నారు. నిర్మాలు చేపట్టారు. ఇప్పుడు వారికి నోటీసులు ఇస్తే కోర్టు వెళ్తున్నారు. తమకు అధికారులే ఇళ్లు కట్టుకోవడానికి పర్మిషన్.

# పాకిస్తాన్ పంట పండింది..

# భారీగా పెట్రోలియం నిక్షేపాలు గుర్తింపు..



ఆర్థిక సంక్షోభంతో బాధపడుతున్న దాయాది దేశం పాకిస్తాన్ భారీ జాక్‌పాట్ కొట్టింది. పాక్ పంట పండింది. పాకిస్తాన్ ప్రాదేశిక జలాల్లో భారీగా పెట్రోలియం, సహజవాయువు నిక్షేపాలను గుర్తించారు.వీటి ద్వారా పాక్ తన తలరాతను మార్చుకునే అవకాశం ఏర్పడింది. చమురు, గ్యాస్ నిల్వలను కనుగొనేందుకు స్నేహపూర్వక దేశం సహకారంతో మూడేళ్లు సర్వే చేశామని డాన్ న్యూస్ టీవీకి శుక్రవారం సీనియర్ భద్రతా అధికారి చెప్పారు. నివేదికల ప్రకారం.. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద చమురు, సహజవాయువు నిక్షేపాలు ఉన్నట్లు తెలుస్తోంది.పెట్రోలియం, సమజవాయు నిక్షేపాలను గుర్తించేందుకు జియోగ్రాఫిక్ సర్వేకి పాకిస్తాన్ అనుమతించింది, పాక్ జలాల్లో విస్తారంగా ఉన్న నిల్వల గురించి సంబంధిత అధికారులు పాక్ ప్రభుత్వానికి తెలిపారు. "బ్లూ వాటర్ ఎకానమీ"గా పిలిచే ఈ నిక్షేపాల ద్వారా ప్రయోజనం పొందేందుకు అన్వేషణ, బిడ్డింగ్ ప్రతిపాదన కోసం సమీక్ష నిర్వహిస్తున్నామని, వీటిని వెలికితీయడానికి చాలా ఏళ్లు పట్టొచ్చని, బావులు తవ్వడం, చమురు, సహజవాయువుని వెలికి తీసే ప్రక్రియ దీర్ఘకాలి ప్రయత్నం కావచ్చని, దీనికి మరిన్ని పెట్టుబడులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి అవసరమని సదరు అధికారి వెల్లడించారు.తెలుగు ఇండియన్ ఐడల్ 3 కంటెస్టెంట్స్ కు పవన్ కల్యాణ్ ప్రశంసలు ఆయిల్ అండ్ గ్యాస్ రెగ్యులేటరీ అథారిటీ(ఓగ్రా) మాజీ అధికారి మహ్మద్ ఆరిఫ్ మాట్లాడుతూ.. నిల్వలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ, అంచనాలను అందుకుంటాయనే గ్యారెంటీ ఇప్పుడు లేదని చెప్పారు. అన్వేషణకి 5 బిలియన్ డాలర్ల గణనీయమైన పెట్టుబడి అవసమరి, నిల్వలను వెలికి తీసేందుకు ఐదేళ్లు పట్టొచ్చని వివరించారు. నిల్వల పరిణామం, ఉత్పత్తి యొక్క పునరుద్ధరణ రేటు పాకిస్తాన్ ఇంధన అవసరాలను తీర్చగలవో లేదో నిర్ణయిస్తాయని చెప్పారు. గ్యాస్ నిల్వలు కనుగొనబడితే, ఎల్ఎన్‌పీ దిగుమతుల్ని భర్తీ చేయవచ్చు. చమురు నిల్వలు పాక్ ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించొచ్చని చెప్పారు. అయితే, నిల్వలను సరిగా విశ్లేషించి, అన్వేషన ప్రారంభించే వరకు ప్రస్తుత ఉత్సాహం చాలా వరకు ఊహాజనితమే అని ఆరిఫ్ హెచ్చరించారు.పాకిస్తాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న క్రమంలో ఈ ఆవిష్కరణ వెలుగులోకి వచ్చింది. 2022 భారీ వరదలు, వర్షాల తర్వాత పాకిస్తాన్ క్రమక్రమంగా ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. 2024లో కేవలం 1.7 శాతం వృద్ధి కలిగి ఉంటుందని ఆర్థిక సంస్థలు అంచనా వేశాయి. 2023 నాటికి మొత్తం విదేశీ రుణాలు 126 బిలియన్ డాలర్లకు పైగా ఉండటంతో దేశం అప్పుల పాలైంది. అధిక ద్రవ్యోల్బణం, క్షీణిస్తున్న విదేశీ నిల్వలు, పెరుగుతున్న ఆర్థిక ఒత్తిళ్లు పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థను బలహీనపరిచాయి.

# చరిత్ర సృష్టించిన ఓలీపోప్ 147 ఏళ్ల

# టెస్టు క్రికెట్ చరిత్రలో ఒకే ఒక్కడు సచిన్ వల్ల కాలేదు




ఇంగ్లాండ్ స్టార్ ఆటగాడు ఓలీపోప్ అరుదైన ఘనత సాధించాడు. శ్రీలంకతో ఓవల్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఈ ఘనత అందుకున్నాడు.ఇంగ్లాండ్ రెగ్యులర్ టెస్టు కెప్టెన్ బెన్‌స్టోక్స్ గాయపడడంతో ఈ మ్యాచ్‌కు అతడి స్థానంలో ఓలీపోప్ నాయకత్వ బాధ్యతలను అందుకున్నాడు. శతకంతో చెలరేగాడు. దీంతో ఇంగ్లాండ్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. ఓలీపోప్ (103), హ్యారీ బ్రూక్ (8) క్రీజులో ఉన్నారు.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన శ్రీలంక ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో ఇంగ్లాండ్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్ డేనియల్ లారెన్స్ (5) తక్కువ స్కోరుకే పెవిలియన్‌కు చేరుకున్నాడు. వన్‌డౌన్‌లో వచ్చిన ఓలీపోప్ మరో ఓపెనర్ బెన్ డకెట్ (79 బంతుల్లో 86 పరుగులు)తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరు పోటాపోటీగా బౌండరీలు బాదుతూ లంక బౌలర్లపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా బెన్‌డకెట్ చూడముచ్చటి షాట్లు ఆడుతూ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.మీ క్రియేటివిటీకి హ్యాట్సాఫ్.. రోహిత్ శర్మకు టీ20 ప్రపంచకప్ అందజేస్తున్న గణపతి.శతకం దిశగా దూసుకువెలుతున్న బెన్‌డకెట్‌ను మిలన్ రత్నాయక్ ఔట్ చేయడంతో 140 పరుగల వద్ద ఇంగ్లాండ్ రెండో వికెట్ కోల్పోయింది. బెన్‌డకెట్-ఓలీపోప్ జోడీ 95 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. రూట్ (13) విఫలమైనా కూడా హ్యారీ బ్రూక్‌తో కలిసి పోప్ మరో వికెట్ పడకుండా రోజును ముగించాడు. ఈ క్రమంలో పోప్ 102 బంతుల్లో శతకాన్ని అందుకున్నాడు. టెస్టుల్లో ఇది అతడికి ఇది ఏడో సెంచరీ.ఈ క్రమంలో పోప్ ఓ అరుదైన రికార్డును అందుకున్నాడు. పోప్ సాధించిన ఈ ఏడు శతకాలు కూడా వేర్వేరు జట్లపై సాధించడం విశేషం. రోహిత్ శర్మకు టీ20 ప్రపంచకప్ అందజేస్తున్న గణపతి.శ్రీలంకతో ఓవల్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఈ ఘనత అందుకున్నాడు.శతకం దిశగా దూసుకువెలుతున్న 147 టెస్టు క్రికెట్ చరిత్రలో ఇలా ఓ ఆటగాడు తన మొదటి ఏడు సెంచరీలను ఏడు వేరువేరు ప్రత్యర్థులపై సాధించడం ఇదే తొలిసారి.బంగ్లాదేశ్‌తో సిరీస్‌కు ముందు.. జిమ్‌లో రోహిత్ శర్మ.. ఫోటోలు వైరల్.దక్షిణాఫ్రికా పై తొలి టెస్టు సెంచరీ చేసిన పోప్.. ఆ తరువాత న్యూజిలాండ్, పాకిస్తాన్, ఐర్లాండ్, భారత్, వెస్టిండీస్.

# మరోసారి గొప్పమనసు చాటుకున్న రియల్ హీరో

# సోనూసూద్.. తెలుగు రాష్ట్రాలకు భారీ విరాళం



తెలుగు రాష్ట్రాలు వరదలతో అతలాకుతలం అవుతుంది. భారీ వర్షాలతో జనజీవనం స్తంభించిపోయింది. వరదల ప్రభావంతో ప్రజలు తినడానికి తిండి లేక..తాగేందుకు గుక్కెడు నీళ్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు.ఇలాంటి తరుణంలో తాము ఉన్నామంటూ సినీ సెలబ్రిటీలు వరద బాధితులకు అండగా ఉంటున్నారు. ఇప్పటికే సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు భారీగా విరాళాలు ప్రకటించారు. తాజాగా సినీ నటుడు సోనూ సూద్ తెలుగు రాష్ట్రాలకు రూ.5కోట్లు విరాళం ప్రకటించారు.తెలుగు రాష్ట్రాలకు సోనూసూద్ భారీ విరాళం కష్టంలో ఉన్నవారికి నేనున్నా అంటూ భరోసా ఇచ్చే వ్యక్తులలో సినీనటుడు సోనూసూద్ ఒకరు. కరోనా సమయంలో సోనూసూద్ చేసిన సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. అంతేకాదు సోనూసూద్ సేవలు ఎంతోమంది జీవితాలను తారుమారు చేసిన సంగతి తెలిసిందే. సోనూసూద్ చేసిన సేవా కార్యక్రమాలకు యావత్ భారతదేశం అంతా శభాష్ అంటూ పొగడ్తలతో ముంచెత్తింది. కోట్లాది రూపాయలు ప్రజలకు విరాళంగా ఇచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా తెలుగు రాష్ట్రాల్లో వరద బీభత్సంపై స్పందించారు. తెలుగు రాష్ట్రాలకు భారీ విరాళం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రానికి రూ.2.5 కోట్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.2.5కోట్లు మొత్తం రూ.5కోట్లు విరాళంగా ప్రకటించారు.తాత్కాలిక షెల్టర్లను ఏర్పాటు చేసిన సోనూసూద్ వరదలతో తెలుగు రాష్ట్రాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి సోనూసూద్ చలించిపోయారు. ఈ క్రమంలో వరద బాధితులకు ఆహారం, తాగు నీరు, మెడికల్ కిట్స్ అందించిన సంగతి తెలిసిందే. అంతేకాదు నివాసం కోల్పోయిన వారికి తాత్కాలిక షెల్టర్లు సైతం ఏర్పాటు చేశారు. ఈ మేరకు సోనూసూద్ ఛారిటీ ఫౌండేషన్‌కు సంబంధించిన బృందం వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకుని సేవలు అందిస్తున్నాయి. సాయం కావాలంటే తనను సంప్రదించాలని సోనూసూద్ ఒక వీడియోను సైతం విడుదల చేసిన సంగతి తెలిసిదే. ఈ వరద ప్రభావిత ప్రాంతాల్లో తమ బృందం అవిశ్రాంతంగా పని చేస్తోందని చెప్పుకొచ్చారు. ఈ విపత్కర సమయంలో ఇరు రాష్ట్రాల సీఎంలు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అద్భుతంగా పనిచేస్తోందని సోనూ సూద్ కొనియాడారు. వరదల కారణంగా చాలామంది జీవనోపాధి కోల్పోయారని... ఈ క్లిష్ట సమయంలో తమ వంతుగా ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. సాయం కోసం supportus@soodcharityfoundation.orgను సంప్రదించాలని సోనూసూద్ కోరిన సంగతితెలిసిందే. సూచించారు.సోనూసూద్‌కు థ్యాంక్స్ చెప్పిన పవన్ కల్యాణ్ ఇదిలా ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో వరద బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా, తన స్వచ్ఛంద సంస్థ ద్వారా బృందాలను పంపించి ఆహారం, మెడిసిన్ అందించేందుకు ముందుకొచ్చిన సోనూసూద్‌ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కష్టకాలంలో ప్రజలకు అండగా, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సహాయ కార్యక్రమాలకు మీ తోడ్పాటు బలాన్నిస్తుంది అని కొనియాడారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోస్టుకు నటుడు సోనూసూద్ స్పందించారు. ఆంధ్ర, తెలంగాణ ప్రజలు తన కుటుంబ సభ్యులని.. రెండు తెలుగు రాష్ట్రాలు తనకో రెండో ఇల్లని సోనూసూద్ వెల్లడించారు. వరద బాధితుల జీవితాలను సాధారణ స్థితికి తీసుకురావడం కోసం పవన్ కల్యాణ్ సారథ్యంలో పనిచేసేందుకు తాను సంసిద్ధమని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున చేస్తున్న సాయానికి సోనూసూద్ కృతజ్ఞతలు తెలియజేసిన సంగతి తెలిసిందే.

# వీటిని రోజూ తింటే.. మార్పు మీ ఊహకు కూడా అందదు..



ఈ ఫొటోలో కనిపిస్తున్న బొబ్బర్లు అంటారు. మనలో చాలా మందికి వీటి గురించి తెలిసే ఉంటుంది. సాయంత్రం పూట స్నాక్స్‌లాగా వీటిని తీసుకుంటుంటారు. బొబ్బర్లను ప్రతీ రోజూ క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.ఇందులోని ఎన్నో మంచి గుణాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇంతకీ బొబ్బర్లు తింటే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.బొబ్బర్లలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శరీరంలో వైరస్ వ్యాప్తి చెందకుండా హానికర ట్యాక్సిన్లను నివారించడంలో బొబ్బర్లు ఉపయోగపడతాయి. పోషకాహార లోపం సమస్యను దూరం చేయడంలో బొబ్బర్లు కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ప్రతీరోజూ కొన్ని బొబ్బర్లను తీసుకోవాలని సూచిస్తున్నారు.బరువు తగ్గాలనుకుంటున్నారా.? అయితే సాయంత్రం ఆయిల్‌తో చేసిన స్నాక్స్ బదులుగా బొబ్బర్లు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇందులో క్యాలరీలతోపాటు కొవ్వులు కూడా తక్కువగా ఉంటాయి. అలాగే ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తుంది.ఇక బొబ్బర్లలో ఉండే ఫైబర్ కంటెంట్ కారణంగా జీర్ణ సంబంధిత సమస్యలు దరిచేరవు. ముఖ్యంగా మలబద్ధకంతో బాధపడేవారికి ఇవి ఎంతగానో ఉపయోగపడుతాయి.మధుమేహంతో బాధపడేవారికి కూడా ఇవి బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు. ఇందులోని లో-గ్లైసిమిక్ ఇండెక్స్ చాలా ఆరోగ్యకరం. ఇవి బ్లడ్ షుగర్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతాయి.రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించడంలో బొబ్బర్లు కీలకపాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అలాగే ఇందులోని మెగ్నీషియం, పొటాషియం గుండె సంబంధిత సమస్యలను దూరం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది.బొబ్బర్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం కూడా మెరుగువుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని ప్రోటీన్ కంటెంట్ చర్మ రంధ్రాలు తెరుచుకొనేలా చేస్తుంది.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com